# Entry Fees in Colony Parks

## ప్రచురణార్థం

Date: 17.08.2023

1. రెసిడెన్షియల్ కాలనీ లలోని పార్క్ లలో ప్రవేశ రుసుము వసూలు చెయ్యాలని ఇటీవల GVMC కమీషనర్ గారు చేసిన సూచనను వార్వా నివాస్ సంఘాలుగా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము. ఇటీవల పార్క్ నిర్వాహక సంఘాల సమావేశంలో కమీషనర్ గారు 'పార్క్ ల నిర్వహణకు నిధులు నిర్వాహకులే సమీకరించు కోవాలని, ప్రవేశ రుసుము వసూలు చెయ్యాలని' చెప్పడం చాలా అన్యాయం.
2. ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందిస్తూ, ఆట పాటలకు, సంస్కృతిక కార్యక్రమాలకు, ప్రజల మధ్య స్నేహ సుహృద్భావ సంబంధాలు నెలకొనడానికి నివాస కాలనీ లలో పార్కులు అత్యవసరం. పార్కుల నిర్వహణ మున్సిపల్ కౌన్సిల్ బాధ్యతలలో ఒక ముఖ్యమైన కర్తవ్యము. GVMC బడ్జెట్ లో పార్కులకు నిధులు కేటాయించాలి. ఇప్పటికే కొన్ని నివాసిత కాలనీ లలో రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ లు కొంత మేరకు నిధులు సమీకరించి, GVMC తో సంయుక్తంగా పార్కులను నిర్వహిస్తున్నారు. ఇంతకంటే వారి పైన భారం పెంచడం సముచితం కాదు. అలాగే, ప్రవేశ రుసుము వసూలు చెయ్యడం ఎవ్వరికీ అంగీకారం కాదు.
3. GVMC కి నిధుల కొరత లేదు. ఎందుకంటే, 2021 నుండీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆస్తిపన్ను ని భారీగా పెంచారు. ప్రతి ఏడాదీ 15% కి తక్కువ కాకుండా పెంచుతూనే వున్నారు. అనవసరమైన ఖర్చులు మానేసి, పార్కులు, గ్రంధాలయాల వంటి వాటికీ ఖర్చు చేస్తే, ప్రజలకు మంచి ఫలితాల నిస్తాయి.
4. పార్కు లోనికి వెళ్ళడం అనేది ఆకర్షణీయంగా వుండాలి. ప్రతి ఒక్కరికీ అలవాటుగా మారాలి. ఈ అలవాటుని ప్రోత్సహించాలి. అంతే గాని, పార్క్ లోనికి ఆడుగు పెడితే ఫీజు, రోడ్డు మీద అడుగు పెడితే ఫీజు వంటివి పెట్టి, ప్రజలని, ఇల్లు కదలకుండా అరెస్ట్ చెయ్యడం సహించ రానిది.
5. కాబట్టి, పార్కుల్లో ప్రవేశ రుసుము అనే తిరోగమన ఆలోచనలను విరమించి, పార్కులకు నిధులు కేటాయించి అభివృద్ధి చెయ్యాలని GVMC కమీషనర్ గారికి, గౌరవ మేయర్ గారికి విజ్ఞప్తి చేస్తున్నాము.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం

## పార్కుల్లో ప్రవేశ రుసుము రద్దు చేయాలి

ప్రజాశక్తి - కలెక్టరేట్, ఎంవిపి.కాలనీ : రెసిడెన్షియల్ కాలనీల్లోని పార్క్‌లలో ప్రవేశ రుసుము వసూలు చెయ్యాలని ఇటీవల జివిఎంసి కమిషనర్ చేసిన సూచనను వార్వా, నివాస్ సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు వార్వా ప్రధాన కార్యదర్శి బి.బి.గణేష్, నివాస్ ప్రధాన కార్యదర్శి పిట్టా నారాయణమూర్తి గురువారం

మిగతా 2లో..

# పార్కుల్లో ప్రవేశ రుసుము రద్దు చేయాలి

**(మొదటి పేజీ తరువాయి..)** ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల పార్క్‌ల నిర్వాహక సంఘాల సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ పార్క్‌ల నిర్వహణకు నిధులను నిర్వాహకులే సమీకరించుకోవాలని, ప్రవేశ రుసుము వసూలు చెయ్యాలని చెప్పడం చాలా అన్యాయమన్నారు. ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందిస్తూ, ఆట పాటలకు, సాంస్కృతిక కార్యక్రమాలకు, ప్రజల మధ్య స్నేహ సుహృద్భావ సంబంధాలు నెలకొనడానికి నివాస కాలనీలలో పార్కులు ఎంతో అవసరమన్నారు. పార్కుల నిర్వహణ మున్సిపల్ కౌన్సిల్ బాధ్యతలలో ఒక ముఖ్యమైన కర్తవ్యమని గుర్తుచేశారు.

Date: 2023-08-18, Edition:Visakhapatnam, Pg.No: 2
Source: https://epaper.prajasakti.com